**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.04-07-2026న శనివారం ఉదయం గం.11-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

***

1/10- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో 58వ డివిజన్ నందమూరి నగర్ నందు 1500 KL సామర్ధ్యము గల మంచినీటి రిజర్వాయర్ నకు నీటి సరఫరా పంపింగ్ మెయిన్ లైన్ వేయుటకు రూ.361.00 లక్షలతో అంచనాలు 15వ ఫైనాన్సు గ్రాంట్ (1st & 2nd ఇన్స్టాల్మెంటు) గ్రాంట్ నందు ఆమోదము పొందగా e-procurement నందు టెండర్ ప్రక్రియ ద్వారా శ్రీ శ్రీ విఘ్నేశ్వర కన్స్ట్రక్షన్స్, రిజిష్టర్డ్ కాంట్రాక్టర్ ఫైల్ నెం.Rc.E11-102204/2022 ద్వారా ది.27.01.2022న వర్క్ ఆర్డర్ ఇవ్వడము జరిగినది.

G.O.Ms.No.196, Dt.23.09.2022 of Finance (FMU-WR.I) ప్రకారం GST 12% నుండి 18% మారుస్తూ ప్రభుత్వం ఆదేశములు ఇవ్వటం జరిగినది. 18% GST మార్పు వలన, టెండర్ ఎక్సెస్ 4.99% వలన, సీనరేజి చార్జీస్ (DMF) అధికం అగుట వలన మొత్తము రూ.386.20 లక్షలుగా వచ్చుచున్నది. అందువలన పైన తెలిపిన G.O. ను అనుసరించి పని జరుగుచున్న సమయంలో వర్కింగ్ ఎస్టిమేట్ అనుసరించి అంచనా మొత్తము రూ.406.98 లక్షలకు గాను అదనము గా వచ్చిన రూ.45.98 లక్షలు అగునది . ఆ తరువాత పని పూర్తి చేసిన పిదప తయారు చేసిన తుది అంచనాల ప్రకారం

| Sl. No. | Name of Work | Original Estimated Cost Sanctioned as per 15th Finance Commission Grants. (Amount in Lakhs) | Revised Work Slip (Amount in Lakhs) | Balance Amount Required from VMC general funds (Amount in Lakhs) |
|---|---|---|---|---|
| 1 | Providing 400mm dia DI K9 Pumping main to the Proposed 1500KL ELSR for Nandamuri Nagar Extension Area.(About 3.00KM) | 361.00 | 406.98 | 45.98 |

మరియు ఈ పనికి మొత్తమునకు ఫైనల్ బిల్లు చెల్లించుటకు గాను కావాల్సిన అధిక మొత్తము రూ.36.59 లక్షలు గవర్నమెంట్ ను, 15 ఫైనాన్స్ కమిషన్ ను ఏదేని గవర్నమెంట్ నిధుల ద్వారా సమకూర్చవలసినదిగా కోరగా CDMA, GoAP వారు Lr.Roc.No.2106494/ 2021/ADP-B3, Dt:02.07.2026 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ నిధుల నుండి సమకూర్చుకోవలసినదిగా ఆర్డర్ జారీ చేసినారు.

కావున సదరు పనిలో GST 12% నుండి 18% పెంచుట, టెండర్ ఎక్సెస్ 4.99% వలన, సీనరేజి ప్రొవిజన్స్ (DMF,CONSIDERATION AND MERIT) అధికం అగుట వలన వచ్చిన అదనపు మొత్తము రూ.36.59 లక్షలను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు కౌన్సిల్ వారి అమోదముకు కౌన్సిల్ వారిని కోరడమైనది. (Rc.E11-102204/2022)

2/11- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 30వ డివిజన్ జి.వి.ఆర్ నగర్ నందు 1500 KL సామర్ధ్యము గల మంచినీటి రిజర్వాయర్ నిర్మించుటకు రూ.330.00 లక్షలతో అంచనాలు 15వ ఫైనాన్సు గ్రాంట్ (1st & 2nd ఇన్స్టాల్మెంటు) గ్రాంట్ నందు ఆమోదము పొందగా e-procurement నందు టెండర్ ప్రక్రియ ద్వారా శ్రీ శ్రీ విఘ్నేశ్వర కన్స్ట్రక్షన్స్ రిజిష్టర్డ్ కాంట్రాక్టర్ ఫైల్ నెం.ఆర్.సి.ఇ11-101778/2022 ద్వారా ది.27.07.2022 న వర్క్ ఆర్డర్ ఇవ్వడము జరిగినది.

సదరు పనిని చేపట్టుట కొరకు SOR 2022-23ను అనుసరించి అంచనాలను సవరించుట వలన వచ్చిన అంచనా విలువ రూ.416.49 లక్షలు కాగా అదనముగా రూ.86.49 లక్షలను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయుట కొరకు CR.No.MC/2022-23/284,Dt:31.10.2022న కౌన్సిల్ ద్వారా ఆమోదం పొందుట జరిగినది.

తదుపరి G.O.Ms.No.37, Dt.15.03.2024 సీనరేజ్ చార్జెస్ (DMF) అధికం అగుట వలన, పెండింగ్‌లో ఉన్న 4.38% వలన మరియు రిజర్వాయర్ నిర్మాణము కొరకు కేటాయించిన స్థలము చదును చేయుట కొరకు మరియు గ్రావెల్ ఫిల్లింగ్ పెరుగుట వలన అదనపు ఖర్చు మొత్తము 444.67 లక్షల పని విలువ వచ్చినది. కావున, అదనముగా అగు ఖర్చు రూ.28.18 లక్షలు నగర పాలక సంస్థ నిధుల నుండి బిల్లులు చెల్లించుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచగా, కౌన్సిల్ వారు సదరు అదనపు ఖర్చులను 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల కొరకు పంపించడమైనది. రిమైండర్లు జారీ చేసినారు. ఈ సమయమున సదరు పని చేసిన గుత్తేదారు ఆంధ్రప్రదేశ్ హై కోర్టు ను ఆశ్రయించి ప్రస్తుతం Contempt Case వేసినారు.

తద్వారా కమీషనర్ మరియు సంచాలకులు, పురపాలక పరిపాలన శాఖ (CDMA) వారి RADP ప్రతిపాదనలు పంపగా వారు 15వ ఆర్థిక సంఘం నిధుల మార్గదర్శకాల ప్రకారం వీలుపడని ప్రతిపాదనలను తిరస్కరించినారు. పని పేరు మరియు నిధుల నమూనా వివరములను క్రింది టేబుల్ నందు పొందుపరచటమైనది. విషయాలు గమనించవలసిందిగా విన్నవించడమైనది.

| Sl. No. | Name of Work | Original Estimated Cost Sanctioned as per 15th Finance Commission Grants. (Amount in Lakhs) | Revised Work Slip (Amount in Lakhs) | Balance Amount Required from VMC general funds (Amount in Lakhs) |
|---|---|---|---|---|
| 1 | Construction of 1500KL capacity ELSR at GVR Nagar area for improvement of Water Supply in 1st Division. (Rc.E11-101778/2022.) | 416.49 | 444.67 | 28.18 |

మరియు ఈ పని మొత్తమునకు ఫైనల్ బిల్లు చెల్లించుటకు గాను కావాల్సిన అధిక మొత్తము రూ.28.18 లక్షలు గవర్నమెంట్ ను,15వ ఫైనాన్స్ కమిషన్ ను ఏదేని గవర్నమెంట్ నిధుల ద్వారా సమకూర్చవలసినదిగా కోరగా CDMA, GoAP వారు Lr.Roc.No.2106494/2021/ ADP-B3, Dt:02.07.2026 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ నిధుల నుండి సమకూర్చుకోవలసినదిగా ఆర్డర్ జారీ చేసినారు.

కావున సదరు పనిలో G.O.Ms.No.37, Dt.15.03.2024 సినరేజ్ చార్జెస్ (DMF), టెండర్ ఎక్సెస్ 4.99% వలన, సీనరేజి ప్రొవిజన్స్ (DMF, CONSIDERATION AND MERIT) అధికం అగుట వలన వచ్చిన అదనపు మొత్తము రూ. 28.18 లక్షలను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు కౌన్సిల్ వారి ఆమోదముకు కౌన్సిల్ వారిని కోరడమైనది.
(Rc.E11-101778 /2022)

4/2/26

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, NTR జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,
" : కమీషనరు గారి టేబుల్ నకు,
" : నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె. ప్రభుదాసు, బి.ఏ.,
సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**<u>ఆర్ సి. ఎమ్2-103325/2021, తేది: 04-07-2026</u>**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది04-07-2026 ఉదయం గం.11-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,
4/7/26
సెక్రటరీ i/c.,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

" : కమీషనరు గారి టేబుల్ నకు.

**<u>ది.04-07-2026న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు</u>**

| | |
|---|---|
| 1 / 10 | ఆమోదించడమైనది. |
| 2 / 11 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

4/7/26
సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.